ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 29 ఏప్రిల్, 2025 | పేజీలు : 06

## ఇంటర్‌లో స్టేట్ టాప్ ర్యాంక్ సాధించిన అనుశ్రీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని కేశ్య తండాకు చెందిన జర్పుల తుల్చానాయక్ సరోజ దంపతుల కుమార్తె జర్పుల అనుశ్రీ ఇటీవల వెలువడిన ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 431 మార్కులు స్కోర్ చేసి స్టేట్ టాప్ ర్యాంక్ సాధించింది. గిరిజన విద్యార్థిని అనుశ్రీ స్టేట్ టాప్ ర్యాంక్ సాధించడంతో ఆ విద్యార్థిని కొల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజునాయక్ అభినందించారు. ఒక గిరిజన విద్యార్థిని స్టేట్ ర్యాంక్ సాధించడంతో వారి తల్లి దండ్రులు, తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

**ఇరిగేషన్ పనులు వేగవంతంగా పూర్తిచేసి..**

# జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

### రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి : మంత్రి ఉత్తమ్

### జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టిన అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం అయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని బక్కతాయి కుంట వద్ద 20 కోట్ల 22 లక్షల రూపాయల అంచనా తో నిర్మించనున్న బక్కతాయకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కు,6 కోట్ల 8 లక్షలు రూపాయలతో నిర్మించే మునుగోడు ఎత్తిపోతల పథకానికి, 19.95 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నర్సింగ్ బట్ల ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. అంతేకాక 36 కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించనున్న అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేశారు.పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ప్రదర్శనను తిలకించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జిల్లాలో ఎలాంటి ఇరిగేషన్ పనులు చేపట్టలేదని తెలిపారు . ఎన్నో ఏళ్ల నుండి రైతులు ఎదురుచూస్తున్న డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కు ఎదుల ద్వారా నీరు అందించేందుకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు మొదలుపెట్టామన్నారు. అలాగే హై లెవెల్ కెనాల్ కు 442 కోట్లు మంజూరు చేశామని ,పిల్లయిపల్లి కాలువ,శివన్న గూడెం నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మీదుగా సాగునీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ తప్పనిసరిగా మంజూరు చేస్తామని ప్రకటించారు. మూసిని పునరుద్ధరణ చేసి ఉమ్మడి జిల్లా రైతులకు మేలు చేస్తామన్నారు. తమ హయాంలోనే ఎస్ఎల్బిసిని పూర్తిచేస్తామని తెలిపారు.దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు ,మరో నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తామని, అలాగే ఐటిపాముల లిఫ్ట్ పనులు కూడా వేగవంతం చేసి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మేలు చేసే నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేసి అతి త్వరలోనే స్టేజి వన్ ద్వారా సాగు నీరు ఇస్తామన్నారు .అలాగే రాచకాలువ పనులు పూర్తి చేస్తామని, గంధమల్ల ప్రాజెక్టును తప్పనిసరిగా పూర్తి చేస్తామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపూర్ ,చౌటుప్పల్ కు కాల్వ విస్తరించి నిరందిస్తామన్నారు. పెల్లిపాకల, గాజుపేట లిఫ్ట్ ఇరిగేషన్ నుచేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. దేవాదుల నుండి తుంగతుర్తికి సాగునీరు తెస్తామని, ఎస్సారెస్పీ ప్రాజెక్టును పునరుద్ధరణ చేసి నీళ్లు పెంచుతామని తెలిపారు.ఇరిగేషన్ ప్రాజెక్టులపై రెండు నెలలకోకసారి సమీక్షిస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 66.7 లక్షల ఎకరాలలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామని, యాసంగి ధాన్యం కలుపుకుని మొత్తం 2,80, 000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి రికార్డు సృష్టించామని ,స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా ధాన్యం పండించామని, అంతేకాక సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు వంటివి పూర్తి చేయలేదని, అలాగే ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ,రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం ఇచ్చారని, తాము సన్నధాన్యాన్ని ఉచితంగా 85 జనాభాకు ఆరు కేజీల చొప్పున ఇస్తున్నామని, ఎక్కువ శాతం జనాభా కు ఉపయోగపడే పథకం సన్నబియ్యం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తామని, రాష్ట్రంలో పండించిన బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని, నల్లగొండ నుండి ఫిలిప్పీన్స్ కు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ 36 కోట్ల రూపాయలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం అదనపు బ్లాకుకు శంకుస్థాపన ,సుమారు 50 కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేయడం సంతోషమని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే కలెక్టర్ కార్యాలయం అయిందని, అయితే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు పెరగడం, కార్యాలయాలు పెంపు వల్ల ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సరిపోదని,దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, 9 నెలల్లో ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు .ఈ భవన నిర్మాణం పూర్తయితే ఇది వరకే బయట ఉన్న డీఈఓ ,డిఎంహెచ్ కార్యాలయాలు సైతం జిల్లాబ్ కలెక్టర్ కార్యాలయానికి వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శాసనమండలి సభ్యులు నెల్లి కంటి సత్యం, శంకర్ నాయక్,దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ,డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఈ సందర్భంగా మంత్రులు 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మండ్ల కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున చెక్కులను అందజేశారు.సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శన ఇచ్చారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో కట్కూరు తిరుపతమ్మకు రూ.30వేలు, వంగాల లక్ష్మమ్మకు రూ.19వేలు మంజూరు కాగా సోమవారం కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి, మంద శేఖర్, ఉపాధ్యక్షుడు జెట్టి చంద్రయ్య, సైదులు, పోలె రవి, తిరుపతయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కమిటీ దుకాణాలు వేలం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాల యం, మోత్కూరు ముందు భాగంలో గల (10) కమర్షియల్ దుకాణములను సంవత్సర కాలమునకు రిజర్వేషన్ ప్రకారంగా (2) ఎస్సి, (1) ఎస్టి, (3) బిసి, (4) జనరల్ కేటగిరి క్రింద అద్దెకు ఇచ్చుటకు తేది: 03.05.2025 శనివారం 11.00 గంటలకు బహిరంగ వేలము కొర కు చర్యలు ప్రారంభమైనవి టెండరు ఫారముల అమ్మకం తేది: 1.05.2025 సాయంత్రం వరకు జరుగును ఈఎండి రూ.10,000లకు డిమాండ్ డ్రాఫ్ట్ కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ, మోత్కూర్ పేరున తీసి దరఖాస్తులను పరిశీలన అనంతరం 03.05.2025వ తారీ ఖు ఉదయం 11.00 గం టల నుండి అద్దె బహిరంగ వేలము ప్రాం తీయ సంయుక్త సంచాలకులు మార్కెటింగ్ శాఖ వరంగల్ ఆద్వర్యం లో జరుపబడునని వ్యాపారులు ఇట్టి అవకాశమును వినియోగించుకోగలరని చైర్మన్, వైస్ చైర్మన్ మరియు సభ్యులు ఒక ప్రకటనలో తెలియచేసారు.



## నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/చివ్వెంల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టంపై నేడు మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రైతులు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ముఖ్యఅథితిగా హాజరవుతునందున మండలంలోని అన్ని గ్రామాల నుండి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

## బాలనర్సయ్య భౌతికకాయానికి నివాళులు



**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూరు మండలంలోని దిలవార్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తాటికాయల బాలనర్సయ్య అనారోగ్యంతో మరణించడంతో నర్సయ్య భౌతికకాయానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పరి మారయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు క్యాసాగాళ్ల చందు, మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలను ఆంజనేయులు, మల్కాయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటికాయల బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్లింల కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో ముస్లింల ఆధ్వర్యంలో కొవత్తుల ర్యాలి నిర్వహించారు. భారతదేశ ఐక్యమత్యాన్ని చెడగొడుతూ ఉగ్రవాదులు చేస్తున్న దాడులను ముక్త కంఠంతో కండిస్తు, అమీన మజీద్ నుండి తుర్కపల్లి తెలంగాణ తల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఖదీర్ మస్తాన్, చాంద్ పాషా, షాబుద్దీన్, ఇస్మాయిల్, షాదుల్లా, జహంగీర్, యూసుఫ్, ఇంతియాజ్, ఖలీల్, జమాల్, ఇమ్రాన్ ,ఆసిఫ్, మస్తాన్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## రూ. రెండున్నర లక్షల ఎల్ఓసి అందజేత



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిమ్మనగోటి శ్రీను అనే వ్యక్తికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిఫారసులతో ఎల్ఓసి మంజూరు చేశారు. రెండున్నర లక్షల రూపాయల ఎల్ఓసి ప్రొసీడింగ్ కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అనారోగ్యంతో నా కుమారుడు నిమ్స్ హాస్పిటల్‌లో ఆర్థిక ఇబ్బందులతో చికిత్స అందించలేని దశలో ఉన్నామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పెద్దమనసుతో స్పందించి వెంటనే ఎల్ఓసి మంజూరుకు సిఫారసు చేశారని అన్నారు. తన కుమారుని చికిత్సకు ఎల్ఓసిని మంజూరు చేయించి ప్రాణాన్ని కాపాడిన ఎమ్మెల్సీకి బాధితుని తల్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్ఓసి ఇప్పించి ఆదుకున్న ఎమ్మెల్సీ కి రుణపడి ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, పల్లె మల్లారెడ్డి పాల్గొన్నారు.

## రామలింగేశ్వరుని క్షేత్రంలో భక్తుల కిటకిట



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : అమావాస్య ఆరోగ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీపార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆదివారం అమావాస్య , వేసవి సేలవులు కూడ కలిసి రావడంతో భక్తులతో గుట్ట ప్రాంతమంతయు కిక్కిరిసిపోయింది. ఆదివారం అమావాస్య తిథిని పునస్కారించుకుని తెల్లవారుజామునుండే స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. స్వామి వారికి పంచామృతాభిషేకములు మహామండపంలో సాముహిక అభిషేకములలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని తమ మొక్కులు తీర్చుకున్నారు. చెర్వుగట్టులో అమావాస్య సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం వల్ల సమస్త రుగ్మతల నుండి విముక్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. అమావాస్య రాత్రి గుట్ట ప్రాంతం లో నిద్రించిన యెడల సకల అనారోగ్య సమస్యల నుండి విముక్తి పోందవచ్చని ప్రగాఢ నమ్మకం. అధేవిధంగా స్వామివారికి లక్ష పుష్పార్చన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు తగ్గటుగ్గా దేవస్థానం సిబ్బంది, పోలీసు శాఖ సిబ్బంది ల సమన్వయంతో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు చేపట్టారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : భువనగిరి మండలంలోని చందుపట్ల, వీరవెల్లి, ముస్తాలపల్లి గ్రామాల్లో ఏఐసీసీ, పీసీసీ, డిసిసి పిలుపు మేరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొజ్జ సంధ్యా రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం భువనగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కలలు గన్న భారత దేశం కోసం వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, రాజ్యాంగం పరిరక్షణకు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి, సత్యము మార్గంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగ మార్గంలో అందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు చుక్క స్వామి, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, మండల సీనియర్ నాయకులు బింగి భిక్షపతి, తంగళ్లపల్లి శ్రీనివాస చారి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అద్యక్షులు కంచి మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, రేగు శ్రీశైలం, నవీన్, శేఖర్ రెడ్డి, నల్ల భాను తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 నుండి అక్షర సమ్మర్ క్యాంపు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ హైస్కూల్‌లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ సుధాకర్ పివిసి ప్రొడక్షన్స్ సౌజన్యంతో ఈనెల 30 నుండి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఫౌండేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 4వ తరగతి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్, ఓరియంటేషన్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, కరాటే, కంప్యూటర్స్, ధ్యానం, యోగ, ధ్యాన్స్, వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు శిబిరం ఇన్‌చార్జీ పాల్వాయి వెంకట్ 7036259922ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, శిబిరం కన్వీనర్ బత్తుల ఉపేందర్, సుభాష్ చంద్రబోస్, క్యాంప్ ఇన్‌చార్జీ పాల్వాయి వెంకన్న, నజీర్ బాషా, తిరుమలరెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాల్లో వైద్యాధికారుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/యాదాద్రి** : యాదాద్రి భువనగిరి జిల్లాలో 04 బస్తీ దవాఖానాలందు వైద్యాధికారుల పోస్టులకు దరఖాస్తులు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు. ఎంబిబిఎస్ అర్హత కలిగి కాంట్రాక్ట్ పద్ధతిలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటి ద్వారా నియామకం చేయనున్నందున అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను అందించాలన్నారు. సమద్ చౌరస్తా, జగదేవపూర్ గడ్డ, హనుమాన్ వాడ పోస్టులు భువనగిరి జిల్లా కేంద్రంలో కాగా, మరొక బస్తి దవాఖాన చౌటుప్పల్‌లో ఉందన్నారు. దరఖాస్తులను తేది:29/04/2025 నుండి 01/05/2025 వరకు స్వీకరించనున్నామని, ప్రొవిజినల్ మెరిట్ లిస్టు ప్రదర్శన (పరిశీలనకు , ఆక్షేపణలు, అభ్యంతరముల స్వీకరణకు): తేది: 06/05/2025 నుండి 07/05/2025 వరకు ఉంటుందన్నారు. ఫైనల్ మెరిట్ లిస్టును తేది:12/05/2025 ప్రదర్శనకు ఉంచుతామన్నారు. సర్టిఫికేట్‌ల పరిశీలన కౌన్సిలింగ్, అప్పాయింట్మెంట్ ఆర్డర్ కొరకు తేది: 14.05.2025 చేపడతామని, పూర్తి వివరముల కొరకు https ://yadadri.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## కనీస వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/మోటకొండూరు** : వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో కనీస వసతులు కల్పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని యాదాద్రి భువనగిరి ఆర్‌డిఓ కృష్ణారెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో వంగపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కనీస వసతులు మంచి నీరు, లైటింగ్ ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. హమాలీల సమస్య లేకుండా చూడాలని, రోజుకు కనీసం 3 లారీలు ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగ దివ్య, ఆర్ఐలు ఆసిఫ్, రామారావు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : రాష్ట్ర ప్రభత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా భువనగిరి మండలం బండసోమారం గ్రామానికి కలెక్టర్ ఉతర్వులి 115 ఇండ్లు మంజురు అయ్యాయి. ఈ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం మండల ప్రత్యేక అధికారి జినుకుల శ్యాంసుందర్ పరిశీలించారు. ఇందులో 68 లబ్ధిదారుడు ముగ్గు పోసుకొని నిర్మాణం పనులు ప్రారంభించారు. ఇట్టి లబ్బదారులకు మొదటి విడతగా 21 మందికి బిస్మెంట్ పూర్తి కాగ ఇందులో 16 మంది లబ్బిదారులకు 1,00,000 (అక్షరాల ఒక లక్ష రూపాయులు) చేయడం జరిగింది. మిగిలిన లబ్ధిదారులకు కూడా ఇ వారంలో) వారి ఖాతాలో ఎస్సి వారి ఖాతాలో జామ చేయడం జరుగుంది. ఈ కార్యాక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులు నానం కృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి బి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## 30న భువనగిరిలో భూ భారతిపై అవగాహన

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ఈనెల 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన కొత్త చట్టం తెలంగాణ భూభారతి 2025 పై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు భువనగిరి తాసిల్దార్ కళ్యాణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారని చెప్పారు. రైతులందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.



## వైశాఖ మాసం మొదటి సోమవారం పూజలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పవిత్ర వైశాఖ మాసంలో ఉదయం 6 గంటల నుండి విశ్వనాథ స్వామికి అభిషేకం, అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం వరకు నిర్వహించనున్నట్లు శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మ ణరావు, ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మలు తెలిపారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకోని శంభో శంకర.. హరహర మహాదేవ అంటూ స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అతి పురాతనమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్తులకు సర్వం శుభం లాభం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## మంచి ప్రవర్తనతో మెలగాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాబోయే గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఎలాంటి నేరాలు చేయకుండా ప్రజలతో మంచి ప్రవర్తనతో మెలగాలని హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ సర్కిల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేశారు. ప్రజాపోలీస్ భరోసాలో భగంగా గ్రామ పోలీస్ అధికారుల ద్వారా వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఉన్నటువంటి రౌడీషీటర్లను పిలిపించి త్వరలో రాబోయే ఎన్నికలల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు గురిచేయకుండా, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా మంచి ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య,పాలకవీడు ఎస్ఐ లక్ష్మీ నారాయణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలని తెలంగాణ మెన్, ఉమెన్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు,సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ డిమాండ్ చేశారు. పహల్గాందాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించి కఠిన శిక్షలు అమలు జరపాలని సోమవారం ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదదాడులను అరికట్టాలని పాస్టర్లందరు ఐక్యంగా నిరసనలు, ర్యాలీలు, ప్రజలందరు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రమాబాయి, జనార్ధన్, జోషఫ్, దాసు, దేవదానం, బాలసాయి, లక్ష్మమ్మ, సుచరితరెడ్డి ఉన్నారు.



## దివ్యాంగులకు‘ ప్రత్యేక గ్రీవెన్స్ డే’ను ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** దివ్యాంకులకు ప్రత్యేక గ్రీవెన్స్ డేను ఏర్పాటు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్ పి రాంబాబుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డేలో దివ్యాంగులకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లుగా మన జిల్లాలో కుడా నిర్వహించాలని కోరారు. గ్రీవెన్స్‌డేకు వచ్చే దివ్యాంగులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు పథకాల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె నాయిం, జయకృష్ణ, సాగర్, లింగయ్య, ప్రభు, వీరారెడ్డి, ఆర్షియా పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుచే పోచంపల్లి బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వచ్చేనెలలో మొదటి వారంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చే పోచంపల్లి బ్యాంక్ నూతన భవనం ప్రారంభోత్సవం చేస్తున్నట్లు అనంతరం ఇక్కత్ పరిశ్రమపై చేనేత అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు తెలిపారు. మంత్రి పర్యటన సందర్భంగా సోమవారం పోచంపల్లి టౌన్ అధ్యక్షుడు భారత లవ కుమార్ ఆధ్వర్యంలో టై అండ్ డై హాలులో ఆయన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ సంఘాల ప్రతినిధులు వ్యాపారస్తులు చేనేత కార్మిక సంఘం అనుబంధ సంఘాల నాయకులతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై, డూప్లికేట్ చేనేత వస్త్రాల ఉత్పత్తులను అరికట్టేందుకు మంత్రితో చర్చించాల్సిన అంశాలను ఆయన వివరించారు. ఘన స్వాగతం పలికేందుకు, మండల వ్యాప్తంగా ఉన్న సమస్యలను అభివృద్ధి పనులకై నిధులను అడిగేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. కాగా భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డిలతో కలిసి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ లు ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి ప్రారంభోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రం అందజేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మలేష్ యాదవ్, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, మాజీ కౌన్సిలర్స్ భోగ విష్ణు, మోటే రాజు పాల్గొన్నారు.

## ‘ఆపరేషన్ కగార్’ను నిలిపివేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** చత్తీష్‌ఘడ్ తెలంగాణ సరిహద్దుల్లో గల కర్రెగుట్టలలో యుద్దాన్ని తలపిస్తున్నాయని, దేశ సరిహద్దుల్లో ఉండే సాయుధ బలగాలను అదివాసి గూడాల వెంట మోహరించడాన్ని నిరసిస్తున్నామని వెంటనే భద్రత బలగాలన్ని వెనక్కి పంపించాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కంతుల కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ పిలుపు మేరకు వామపక్ష పార్టీలతో కలిసి నల్ల జెండాలతో, ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వక్కంతుల కోటేశ్వరరావు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ చత్తీష్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనుల తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారని, ఇప్పటికీ హెలికాప్టర్స్, ఇజ్రాయిల్ నుండి కొనుగోలు చేసిన డ్రోన్‌ల ద్వారా దాదాపు 20వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్టవేసి ప్రతిరోజు ఎన్‌కౌంటర్స్ జరుగుతున్నాయని, మూడు రోజులుగా జరిపిన ఎదురుకాల్పుల్లో 80 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసిలు హతమైనట్లు ప్రసార, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, ముప్పాని కృష్ణారెడ్డి, భద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు కోటయ్య, సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు మట్టపల్లి సైదులు, కోట గోపి, దండా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు గంగాపురం రామకృష్ణ ఇటీవల ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఆయన కుటుంబానికి సోమవారం కృష్ణరెడ్డి ప్రోద్బలంతో ఆలేరు యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్వాల ఉపేంద్ర రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల సినియర్ నాయకులు పాల్గొన్నారు.





## అబ్బయ్య మృతి బాదాకరం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** నల్లగొండ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ నాయకుడు కుమ్మరికుంట్ల రాజుల తండ్రి మాజీ పాలశీతలీకరణ కేంద్రం విశ్రాంత సూపర్‌వైజర్ కుమ్మరికుంట్ల అబ్బయ్య మృతి బాదాకరమని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నివాసంలో ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, నాయకులు గుడిపాటి నర్సయ్య, తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కుక్కల బెడదను నివారించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కుక్కల బెడదను నివారించాలని పట్టణంలోని సీతారాంపురం కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్‌కు వినతిపత్రం అందచేశారు. పట్టణంలోని 28, 43 వార్డుల పరిధిలోని సీతారాంపురంలో వీది కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యం జనాలు తిరుగుతున్న సమయంలో కుక్కలు సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయని కాలనీవాసులు ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆయా ప్రధాన కూడళ్లలో కుక్కలు ఉండడం వల్ల చిన్నారులు, వృద్ధులు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మగ్ధుంపాషా, ఖాదర్, అయూబ్, పాషా, షకీల్, షఫి, యూనిస్, మోయిజ్, సాధిక్, నయీమ్, అలీ తదితరులు ఉన్నారు.

## జై బాపు, జై భీమ్,జై సంవిధాన్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణ సమీపంలోని మర్రిగూడ బైపాస్ వద్దజై బాపు,జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ ,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** పట్టణంలోని మజీద్ ఆవరణలో బాల్య వివాహాలను పోత్రహించోద్దని , వాటిని నిర్మూలనకు సహకరించాలంటూ సోమవారం అవగహాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బాల్య వివాహ విముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అశ్రీత కో ఆర్డినేటర్ శోభారాణి, రమేష్, హాఫిజ్ మతీన్, యాసీన్ ఖాన్, షబ్బీర్, హుస్సేన్, సర్వర్ తదితరులు పాల్గోన్నారు.



## విద్యుత్ షాక్‌తో పాడి గెదే మృతి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండల పరిధిలోని గట్టు సింగారం గ్రామానికి చెందిన మద్ది ధనుంజయ్ పాడి గేదే ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మూసి వాగులో ఉన్న తీగకి తలిగి అక్కడికక్కడే మృతి చెందింది. కాయకష్టంతో తోడుండే గేదే మృతి చెందడంతో రైతు కన్నీరు మున్నీరు అయ్యారు. గేదె విలువ దాదాపు రూ.70,000 ఉంటుందని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు ధనుంజయ్ ప్రభుత్వాన్ని కోరారు.

## జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా దొడ్డా వెంకటయ్య



**ప్రజాపక్షం/కోదాడ:** అఖిల భారత రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా వెంకటయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు సోమవారం చిలుకూరు విలేకరులకు తెలిపారు ఈనెల 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలో నాగ పట్టణంలో జరిగిన అఖిల భారత రైతు సంఘం 30వ జాతీయ మహాసభలో తనను నియామకం చేసినట్లుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 13 మందిని జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయగా అందులో తాను ఉన్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీని అందిరిక వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకంను అమలు చేయాలని అన్నారు. రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేయనున్నట్లుగా తెలిపారు. తన నియామకంకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వేణుగోపాల స్వామి పూజా

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం దేవత్‌పల్లి తండాలో కొలువైన శ్రీశ్రీ వేణుగోపాల స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ డిండి మండల నాయకులు రాఘవ చారి, మాజీ ఎంపిటిసి సరియ, బావోజి కిషన్, లక్ష్మణ్, కిషన్, ఆలయ కమిటి సభ్యులు గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



## పశువులను రోడ్లమీదకు రాకుండా చర్యలు

**ప్రజాపక్షం/మునగాల:** వేసవి కాలంలో రైతులు తమ పశువులను ఇంటినుండి వదిలిపెడుతున్నారని, సాయంత్రం కూడా ఇంటికి రాకపోగా ఆవి రోడ్లపై తిరుగుతూ ప్రమాదాలకు తావిస్తున్నాయని, రైతులు ఎవరు కూడా పశువులను వదల వద్దని, ప్రతి ఒక్కరు పశువులను కాపుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ హెచ్చరించారు. హైద్రాబాద్ నుండి విజయవాడ దాక సాగుతున్న జాతీయ రహాదారి పై పశువులు విఫరీతంగా రోడ్లమాదకు వచ్చి వాహనదారుల ప్రాణాలను తీసుకుంటున్నాయని, పశువుల ప్రాణాలు పోతున్నాయని వీటి వల్ల చాల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోని రైతులు తమ పశువులను రోడ్లమీదకు వదలవద్దని అన్నారు. మా తరుపు పోలీస్‌శాఖకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** జమ్ము కాశ్మీర్ పహాల్గంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని జాతీయ మానవ హక్కుల సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి, చౌరస్తాలో పహాల్గం అమరవీరులకు నివాళులర్పించారు. అమాయక పర్యటకులపై జరిగిన ఉగ్రదాడులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎన్‌హెచ్‌ఆర్‌సి నియోజకవర్గ అధ్యక్షుడు ముషిని అంజన్, పెద్దిశెట్టి సత్యనారాయణ, బండి నరేష్, కర్నేకంటి కిరణ్, తోటపల్లి వెంకటేష్, శ్రీను, రామకృష్ణ, జనార్ధన్, యాదగిరి, ఆరిఫ్, అల్తాఫ్, మైనోద్దిన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం



**ప్రజాపక్షం/ఎర్రవల్లి:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. సోమవారం ఆయన ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామ శివారులో వరి ధాన్యమును పరిశీలించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట తప్పిందన్నారు. వరి ధాన్యంకు బోనస్ ఇస్తున్నామని చెప్పే ప్రభుత్వం దొడ్డు వడ్లకు ఎందుకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. కేవలం సన్నాలకు బోనస్ ఇచ్చి రైతులను నిర్ధాక్షిణ్యంగా మోసం చేస్తుందన్నారు. మొక్క, జొన్న, జొన్న, కంది పంటలకు కూడా బోనస్ ఇవ్వకుండా వ్యవసాయ రైతులను ప్రభుత్వం నిండా ముంచుతుందన్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన వరి ధాన్యంను తేమ పేరిట కొనుగోలు చేయడం విడ్డరంగా ఉందన్నారు. వరి రైతులకు కనీసం సౌకర్యాలు కల్పించక పోవడంతో అకాల వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు కనీసం వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఒక వైపు ప్రభుత్వం ధాన్యంను కొనుగోలు చేయడం మరోవైపు అకాల వర్షాలు రావడంతో తీవ్ర అవస్థల పడుతున్నామని రైతులు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులు వేసిన ప్రతి పంటలకు ప్రభుత్వం బోనస్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా తక్షణమే వరి ధాన్యంను గిట్టుబాటు ధరను చెల్లించి కొనుగోలు చేయాల డిమాండ్ చేశారు.

## ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్న కెనరా బ్యాంక్ సిబ్బంది

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఏ బ్యాంకుకైనా అమూల్యమైన వ్యక్తి ఖాతాదారుడు. అలాంటి ఖాతాదారులకే సరైన సేవలు అందించక దురుసు ప్రవర్తనతో చుక్కలు చూపిస్తున్నారు పోచంపల్లి కెనరా బ్యాంక్ సిబ్బంది. ఏదైనా బ్యాంకు పనిమీద కెనరా బ్యాంకుకు వెళితే రోజంతా బ్యాంకు లోనే గడపాల్సిన పరిస్థితి. ఏ చిన్న సేవలు కావాలన్నా గంటల తరబడి కూర్చోబెట్టి సమయాన్ని మొత్తం వృధా చేస్తున్నారు. పనులు చేసుకునే వాళ్ళు సమయం అంతా బ్యాంకు లోనే గడపాల్సిన పరిస్థితి వస్తుందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటీఎం కార్డు, పాస్ బుక్ ,చెక్ బుక్ ఆన్లైన్ సేవలు ఇలా ఏసేవలకైనా బ్యాంకు సిబ్బంది వారి అలసత్వంతో కొన్ని రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తుందని ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మహిళల బాధలైతే మరి వర్ణనాతీతం. కొంతమంది మహిళలు వృద్ధులు వారికి తెలిసి తెలియక బ్యాంకు పని మీద వెళితే ఈ కౌంటర్ నుంచి ఆ కౌంటర్ కు త్రిప్పి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటూ సిబ్బంది ప్రవర్తించే తీరు ఒకరకంగా విస్మయానికి గురిచేస్తుంది. ముఖ్యంగా గోల్ లోన్ మంజూరు చేసినంత సులభంగా తిరిగి గోల్ లోన్ డబ్బులను చెల్లించేటప్పుడు అధికారులు ససేమిరా అంటూ వడ్డీ కోసం తాపత్రయపడుతూ వారిని బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారు. కెనరా బ్యాంక్ యాప్ లో , ఏటీఎం కార్డు




పిన్ నెంబర్ జనరేషన్, పాస్వర్డ్ చేంజ్, ట్రాన్సాక్షన్ ఫెయిల్యూర్స్ లాంటి టెక్నికల్ సమస్యలు వచ్చినప్పుడు సిబ్బందిని అడిగితే సమస్యను పరిష్కరించడమే కాక స్పందన లేకపోవడం బ్యాంకు సేవలకే మచ్చగా మారుతున్నారు. నిరక్షరాస్యులైన మహిళలు వృద్ధులు వస్తే వారికి కనీసం బ్యాంకు సేవలు అందించే రిసెప్షనిస్టులు కూడా లేకపోవడం కడువిచారకరమని ఖాతాదారులు అంటున్నారు. సోమవారం ఆధార్ కార్డు లింక్ ,పాన్ కార్డు లింక్, లాంటి సేవలే కాక గోల్ లోన్ తిరిగి చెల్లించే మొత్తం డబ్బులు చెప్పడానికి అధికారి కోసం ఖాతాదారులు గంటల తరబడి ఎదురుచూస్తున్న వైనం ప్రత్యక్షంగా కంటబడింది. ఇదేమని ప్రశ్నిస్తే టైం పడుతుందని వేచి ఉండాలని విసుక్కుంటూ సలహా ఇస్తున్నారు. బ్యాంకు మేనేజర్ వెంటనే స్పందించి ఖాతాదారులకు మేలైన సేవలు అందించాలని ఖాతాదారులు లేకపోతే బ్యాంకులు నడవవని మూల సూత్రాన్ని గ్రహించాలని ప్రజలు సూచిస్తున్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఏప్రిల్ 30వ తేదీన అక్షయ తృతీయ సందర్భంగా సామూహిక వివాహాలు జరిపే సాంప్రదాయం ఉన్నందున బాల్యవివాహాలు చట్ట రీత్యా నేరమని పెళ్లిళ్ల సీజన్ ఉన్న కారణంగా బాల్య వివాహాలు జరిపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు తెలిపారు. జిల్లా ప్రజలు సహకరించాలని గ్రామాలలో 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరం లోపు బాలురకు వివాహలు జరిపిస్తే ఇట్టి విషయాన్ని చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ 1098 నెంబర్‌కి కాల్ చేసి తెలియజేయవలసిందిగా కోరారు. ముఖ్యంగా బాల్య వివాహాలకు పురోహితులు, మత పెద్దలు, టెంట్ హౌస్ ఫంక్షన్ హాల్స్ ఈ విషయంలో జాగ్రత్త వహించి బాల్యవివాహాలు సమాచారాన్ని 1098కి తెలియజేయాలన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 సెక్షన్ 11 ప్రకారం బాల్యవివాహాలు జరుపు తల్లిదండ్రులు, వివాహాలకు హాజరయ్యే ప్రతి ఒక్కరు శిక్షార్హులన్నారు. ఈ చట్టం ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్షతో రెండు లక్షల జరిమానా విధించబడుతుందన్నారు. జిల్లా ను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మీ వంతు సహకారాన్ని అందించగలరని కోరారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన శ్రేణులు



**ప్రజాపక్షం/దేవరకొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం దేవరకొండలో జరిగిన సమావేశంలోఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి అని ఆయన తెలిపారు. కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది అని అందుకే అడుగడుగునా పోలీసు ఆంక్షలు, నిర్బందాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కార్ అని ఆయన అన్నారు. సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 20 కిలోమీటర్ల మేరా ట్రాఫిక్ జామ్ అయిన కాలినడకన సభకు చేరిన బిఆర్ఎస్ శ్రేణులు అని, ఎన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారని, వందలాది వాహనాలను తిప్పిపంపారని ఆయన తెలిపారు. ఈసమావేశంలో ఆంజనేయులు, శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** వరంగల్ ఎలుకతుర్తి x రోడ్‌లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సభాస్థలికి వెళ్లకుండా పోలీసులు అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి సభాస్థలి నుండి అన్ని వైపుల నుండి వచ్చే రోడ్డు మార్గాలలో ట్రాఫిక్ జామ్ అయి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సభకు స్వచ్చందంగా భారీ ఎత్తున తరలి బిఆర్ఎస్ పార్టీ పై మీకు ఉన్న ప్రేమ నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అధ్యాపకులకు భారతీయ ప్రమాణాలపై అవగాహన

**ప్రజాపక్షం/కాజీపేట :** వరంగల్ ఎన్ఐటీ అధ్యాపకులకు భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు భారతీయ ప్రమాణాలపై పూర్తి అవగాహన కల్పి ంచేందుకు, తరగతుల్లో ప్రమాణాలను భాగం చేసేందుకు ఇటీవలె బీఐఎస్, ఎన్ఐటీ వరంగల్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ చేస్తున్న కార్యక్రమాలు, ప్రమాణాల రూపకల్పన, నాణ్యత పరీక్షా విధానాలు, విద్యార్థులకు బీఐఎస్ అందిస్తున్న ప్రోత్సాహకాలు, పరిశోధక కార్యక్రమాలు తదితర అంశాలపై అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సోమవారం ఎన్ఐటీ వేదికగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ విద్యాధర్ సుభూది,



బీఐఎస్ సీనియర్ డైరెక్టర్ కేవీ రావు, డైరెక్టర్, హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుజాత, జాయింట్ డైరెక్టర్లు రాకేశ్ తన్నీరు, రాజేష్ చౌదరి, డిప్యూటీ డైరెక్టర్లు కెవిన్, అజిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ.. బీఐఎస్‌తో పరస్పర ఒప్పందం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ఐటీలో బీఐఎస్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటు, ప్రామాణీకరణ, పరిశోధనల్లో భాగస్వామ్యం, స్టాండర్డ్స్‌క్లబ్స్ తదితర విషయాల్లో కలిసి ముందుకు సాగాలని కోరారు. బీఐఎస్ సీనియర్ డైరెక్టర్, నోడల్ అధికారి కేవీ రావు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరి జీవితంలో భారతీయ ప్రమాణాలు భాగమని, దేశాభివృద్ధిలో ప్రమాణాలే కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ రెండు సంస్థల మధ్య ఒప్పందంతో ఒనగూరే ప్రయోజనాల గురించి వివరించారు. బీఐఎస్ అధికారులు వివిధ అంశాలపై టెక్నికల్ ప్రజంటేషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ వల్లే తెలంగాణ ఆకాంక్ష నెరవేరింది

### తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ అనడంపై నిరసన



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ రజతోత్సవంలో కెసిఆర్ తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ అనడంపై నిరసన తెలిపారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ సోనియా గాంధే తెలంగాణ ఇచ్చిందని మీరే అసెంబ్లీలో అనేకసార్లు చెప్పింది మరిచిపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసం ఈ అంశాన్ని మాట్లాడకపోతే మంచిదన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలన్ అనే మాటలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపెల్లి అయిలయ్య, నాయకులు చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, రవి, ఊసకోయిల ప్రకాష్, అశోక్ ముఖర్జీ, లక్ష్మారెడ్డి, మాడుగుల గోపి, శంకర్, గజ్జెల రమేష్, జక్కుల అనిల్, పోగుల శ్రీకాంత్, మహిళ కాంగ్రెస్ నాయకులు,పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్స్యకార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా రామస్వామి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రంలో జరిగిన మండల సదస్సులో మండలంలో ఉన్న అన్ని గ్రామాల మత్యకారులతో 11మంది కార్యవర్గ సభ్యులు, 11 మంది కమిటీ సభ్యులతో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. మండల అధ్యక్షులుగా నా యిని రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా కాట కృష్ణ, ఉపాధ్యక్షులుగా అన్నెపు రమేష్, నీల నర్సయ్య, శాగ యాదగిరి, సహాయ కార్యదర్శులుగా యాతం శ్రీను, గోరంతల సతీష్, సిం గారపు రాజు, కోశాధికారిగా చెన్నూరి పాపయ్యతోపాటు 11 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి చట్టంపై రైతులకు రెవెన్యూ అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్‌రావు, తహశిల్దార్ అండాలు, ఎంపీడీవో లక్ష్మి నారాయణ, ఏవో దివ్య, ఏఈవో పరుశరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు పానుగంటి ప్రవీణ్ ఆత్మహత్య

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్ఎస్ జనగామ పట్టణ నాయకులు పానుగంటి ప్రవీణ్ సోమవారం అర్ధరాత్రి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబీకులు లేని సమయంలో ఆత్మహత్య చేసుకోగా ఇం టి తలుపులు తీసి ఉండడంతో అనుమానం వ్యక్తం చేసిన కుటుంబీకులు విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లి వచ్చిన తరువాత అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. పోలీసులు, కుటుంబీకుల కథనం ప్రకారం జనగామ పట్టణంలోని స్వీపర్ కాలనీకి చెందిన పా నుగంటి ప్రవీణ్ తన భార్య పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి ఈ నెల 25న హైదరాబాద్‌లో బంధువుల వివాహ వేడుకలు వెళ్లారు. 27న రజతోత్సవ సభ ఒక్కడే 26న జనగామకు చేరుకున్నట్లు కుటుంబీకులు తెలిపారు. 27న ఉదయం 13వ వార్డులోని బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజి తోత్సవ సభకు వెళ్లారు. రాత్రి 11 గంటలకు జనగామకు చేరుకున్న ప్రవీణ్ మరి కొందరు మిత్రులతో కలిసి తన ఇంటి వద్దనే కాసేపు ముచ్చటించుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాత్రి 11.30 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లిన ప్రవీణ్ ఉదయం 9 గంటల వరకు బయటకు రాలేదు. తన భార్య హైదరాబాద్ నుండి ఫోన్ చేసినా లిఫ్ట్



కాకపోవడంతో పక్కనే తమ బంధువుకు తెలపడంతో వారి వెళ్లి చూడడంతో అప్పటకే శవమై ప్యాన్‌కు వేలాడుతున్న ప్రవీణ్‌ను కనిపించాడు. అనంతరం పోలీసులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అయితే ప్రవీణ్ తన పోన్ కిటికిలో ఉరివేసుకునే సంఘటనను చిత్రీకరించే విధంగా ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. ప్రవీణ్ భార్య, కుటుంబీకులు వచ్చిన తరువాత శవాన్ని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తంగా జనగామ ఏరియా హాస్పటల్‌కు తరలించి పోస్ట్‌మార్టం అనంతరం ఇంటికి తీసుకొచ్చారు. సిఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్‌కుమార్, చెన్నకేషవులు పంచనామా నిర్వహించారు. పోన్‌తో పాటు మరికొన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రవీణ్ భార్య ఫిర్యాదు మేరకు విచారణ నిర్వయిస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా సీమంతం, అన్న ప్రసన్నం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాలో పోషన్ పక్షం కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ దంపతులు చేతుల మీదుగా సోమవారం పోషన పక్షన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసన్న, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగుల శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన ప్రారంభమైన పోషణ పక్షం కార్యక్రమం 22వ తేదీ వరకు దిగ్విజయంగా జరిగిందన్నారు. స్వయం పరిశుభ్రత, రక్తహీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాలను అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్‌వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేసు



కున్న గర్భిణిలకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాష షేక్, సయ్యద్ అమీన్ చేతుల మీదుగా సామూహిక సీమంతం, 6 మాసాలు నిండన పిల్లలకు గ్రాడ్యుయేషన్ నిర్వయించారు. 9 మంది గర్భినీలకు ఆర్ధిక ప్రోత్సాహం కింద ఒకొక్కరికి 50వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎంహెచ్ఓ మల్లికార్జున్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిని చౌడేశ్వరి, సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ తప్పదు



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో విఆర్ఎస్ తప్పదని టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రజతోత్సవ సభ కేవలం కాంగ్రెస్‌న్ తిట్టడం కోసమే పెట్టినట్లుగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను విమర్శిస్తున్న కేసీఆర్ ఆయన తీసుకొచ్చిన మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు వంటివి ఎంతో సాహసోపేతమైన నిర్ణయాలన్నారు. ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీలను సైతం ఒకొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పని కేసీఆర్ ఎందుకు చేయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ 10 ఏండ్ల పాలనలో రాష్ట్రం అప్పుడు ఊభిలో కూరుకుపోయిందని, పేదల చేతుల్లో భూములు లేకుండా పోయాయని, కుటుంబ పాలనతో అవినీతి పెరిగిందన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ కాంగ్రెస్‌పై మండి పడడానికి అర్థం లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వలనే వచ్చిందని, ఇది నిండు సభలోనే కేసీఆర్ చెప్పాడన్నారు. సోనియాగాంధీ కాళ్లకు దండం పెట్టి, కుటుంబీకులతో కలిసి పోటోలు దిగిన విషయం మరిచిపోయావా అంటు మండిపడ్డారు. తెలంగాణలో బిఆర్ఎస్ పనైపోయిందని, ఆ పార్టీకి విఆర్ఎస్ తప్పదన్నారు.

## మసీదు హౌస్‌బుజుర్గు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలోని మస్జిద్ ఆబీదా యూసుఫ్ కమిటీని ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఖతుమే నబువత్ అధ్యక్షులు మౌలానా మొహమ్మద్ ఆయూబ్ ఖాస్మీ సమ క్షంలో హౌజుబుజుర్గు గ్రామ ముస్లిం సోదరులందరు మస్జీద్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా షేక్ ఇమామ్(మాజీ సర్పంచ్) ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ వలి (రిపోర్టర్ )ఉపాధ్యక్షులుగా సయ్యద్ కరీం, కోశాధికారిగా షేక్ కమాల్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మౌలానా ఆయూబ్ మాట్లాడుతూ మస్జిద్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తునే, ముస్లిం సోదరులందర్ని కలుపుకొని జమాత్, ఇతర ముస్లిం కార్యక్రమాలను నూతన ఉత్సాహంతో నిర్వహించాలని సూచించారు. మత పెద్దలు మౌలానా ఎండి ఏజాజ్, గులామ్ రసూల్‌ఖాస్మి, ఎండి రియజోద్దీన్, మత గురువు ఎండీ రఫీక్ ,గ్రామ ముస్లిం సోదరులుషేక్ మౌలాన, షేక్‌మదార్, షేక్ సలీం పాషా,ఎస్డి కరీం,ఎస్డీ సలీం ,సైదోలి ఎండి వలి, నోమన్,మౌల పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మే 1నాడు నిర్వహించతలపెట్టిన మేడే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి బంటు పాండు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన పార్టి మండల కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. మే1న మండలంలోని అన్ని గ్రామాలలో మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో కమ్యూనిస్టు పార్టీ సీపీఐని అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఎగరవేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు సుద్దాల యాదగిరి, ఉమ్మెంతల వెంకట్‌రెడ్డి, ఐలయ్య, రాంపెల్లి శాంతయ్య, పొన్నబోయిన బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన ఝాన్సిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని పడమటి తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా సేవలందించిన సుధాకర్ నాయక్ అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. దీంతో కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## పిట్టల్లా రాలిపోతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు వివిధ కారణాలతో మృతి చెందుతున్నారు. ఆదివారం మండలంలోని దేవుని తండాలో, సోమవారం మేజర్ గ్రామపంచాయతీ నెక్కొండ వాటర్‌మెన్ కందిక యాకయ్య మృతి చెందాడు. ఇలా పంచాయతీ సిబ్బంది పిట్టల్లా రాలిపోవడంతో యూనియన్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలిసి టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి తన బృందంతో వెళ్లి కందిక యాకయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ టెలికం సభ్యుడు కొల్లి వెంకట సుబ్బారెడ్డి, మాజీ ఉపసర్పంచి కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు ఇదునూరి దిలీప్, మోతే విక్కీ, కొంగర దినేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** ప్రజావాణిలో దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి , ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో శాఖల వారీగా మొత్తం 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

# క్యాన్సర్, పాలియాటివ్ కేర్‌పై ఇంటింటి సర్వే

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు ఆదేశాలతో క్యాన్సర్, పాలియాటివ్ కేర్ నిర్వహిస్తున్న వరంగల్‌లోని సుందరయ్యనగర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్‌లో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఇంటింటి సర్వేను పరిశీలించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి ప్రధానమైన కారణాలు శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు ఉండడం, రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం, ఉప్పు అధికంగా వాడే పదార్థాలు తీసుకోవడం, పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం, పొగాకు వాడడం, మద్యం సేవించడం, రేడియేషన్‌కు గురికావడం, పర్యావరణ కాలుష్యం కూడా దారితీస్తుందన్నారు. క్యాన్సర్ లక్షణాలు అజీర్ణం, గుండెల్లో మంట, రాత్రిళ్ళు ఎక్కువ చెమట పట్టడం, గొంతు, ముక్కు నుండి రక్తం కారడం, దగ్గు మానకుండా రావడం, ఊపిరి ఆడకపోవడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మింగడంలో ఇబ్బంది ఉండడం, మూత్రంలో రక్తం పడడం, నోటి లోపల తెలుపు, ఎరుపు బొబ్బలు రావడం, శరీరంలో కణితలు ఏర్పడడం, రొమ్ము



చనుమొనల్లో, చర్మంలో మార్పులు రావడం మొదలగునవి ఉంటాయన్నారు. క్యాన్సర్ సాధారణంగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు క్యాన్సర్ మొదలగునవి వస్తాయన్నారు. ప్రజలు పైలక్షణాలు ఏమైనా ఉంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి నుండి కదలలేని రోగులకు ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఒ వైకుంఠం, ఆశా కార్యకర్తలు నిర్మలా, విజయ మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**ప్రజాపక్షం/నెక్కొండ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం ప్రజా పాలనలో అర్హులందరి దరఖాస్తులు స్వీకరించింది. దీంతో ఎందరో దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల అవసరాలను పరిశీలించి ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తుదారు అర్హుడా కాదా, స్థలం ఉందా లేదా, అని తదితర వివరాలను క్షేత్రస్థాయిలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మండలపరిషత్ అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాలుగు బృందాలుగా ఏర్పడి, 39 గ్రామపంచాయతీలలో సోమవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రారంభించారు. నాలుగు టీములుగా ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఎంపిఒ దయాకర్, పంచాయతీరాజ్ ఎఇ రాజ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఈ నలుగురు అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో నాలుగు బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాలు, ఆవాస గ్రామాలలో, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల గృహాలను క్షేత్రస్థాయిగా పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నారు. నిజమైన అర్హత గల వారిని గుర్తించి జిల్లా అధికారులకు సర్వే బృందాలు సేకరించిన సమాచారం పంపించ నునట్టు ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# మన్ననలు పొందుతున్న నెక్కొండ పౌరులు వాట్సాప్ గ్రూప్

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో దుబ్బ నాగరాజు క్రియేట్ చేసిన నెక్కొండ పౌరులు గ్రూపులో సుమారుగా వెయ్యి మంది సభ్యులు మండలంలోని అన్ని గ్రామాల వారు ఉన్నారు. అయితే ఇటీవల పట్టణానికి చెందిన నిరుపేద వడ్డూరి జంపయ్య మృతి చెందడంతో కనీసం దహన సంస్కారాలు కూడా చేయడానికి డబ్బులు లేని స్థితిలో ఆ కుటుంబం ఉండడంతో దుబ్బ నాగరాజు చెలించి వడ్డూరి జంపయ్య కుటుంబ పరిస్థితిని వివరిస్తూ గ్రూపులో ఎవరైనా ఆర్థిక సాయం చేస్తే చేయొచ్చు అంటూ తన అకౌంట్‌కు డబ్బులు పంపించండి స్క్రీన్షాట్ చేసి పంపిస్తే గ్రూపులో ప్రచురిస్తానని తెలుపడంతో 27, 120 ఇప్పటివరకు గ్రూపు సభ్యులు వారి వారి ఆర్థిక స్థోమతను బట్టి సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని సోమవారం అందుబాటులో ఉన్న గ్రూపు సభ్యులు రావాలని కోరడం జరిగింది. దుబ్బ నాగరాజు సింగం ప్రశాంత్ ఇరువురు వడ్డూరి జంపయ్య కుమారుడికి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం నగదును అందించారు. దీంతో నెక్కొండ పౌరులు గ్రూపును, గ్రూపు అడ్మిన్ దుబ్బ నాగరాజును, పలు వర్గాల ప్రజలు అభినందించారు.



# కుల వివక్షత చూపుతున్న అధికారిపై చర్యలకు డిమాండ్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** గిరిజన ఉద్యోగుల పట్ల కుల వివక్షత చూపుతున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మణికొండ రఘునందన్ రావు సెంట్రల్ ఇడి, ఎసిబిలతో దాడులు నిర్వహించి వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని, మణికొండ రఘునందన్‌రావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి అతనిని సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నర్సంపేటలో లంబాడి హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేస్తున్న మణికొండ రఘునందన్ రావు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, డబ్బు దాహం అతని పేరులోనే ఉందన్నారు.



రఘునందన్ రావు అగ్ర కులానికి చెందిన వ్యక్తి అయినందున గిరిజన, లంబాడి ఉద్యోగుల పట్ల జాతి వివక్ష చూపుతున్నాడు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తన కులం రావు కావడంతో గత పది సంవత్సరాలు దాదాపుగా 10 శాఖలను ఒక్కరే చూసేవారని, దీంతో కోట్లలో డబ్బులు సంపాదించాడన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా కూడా వ్యవసాయ శాఖలో కావచ్చు, ప్రభుత్వం పైన కూడా తన మార్కు చూపించుకుంటున్నాడు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా తప్పుదోవపట్టిస్తూ ప్రమోషన్ల పేరుతో కోట్లు సంపాదిస్తున్నాడు.

ఇతని అవినీతి, అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టి అతనిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ మరియు ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లాల్ సింగ్ నాయక్, చక్రవర్తి నాయక్, జైల్ సింగ్ నాయక్ తదితరులుపాల్గొన్నారు




## కార్మిక వర్గాన్ని కట్టుబానిసను చేసేందుకే నాలుగు లేబర్ కోడ్‌లు

**ప్రజాపక్షం/నర్సంపేట :** కార్మిక వర్గాన్ని కట్టు బానిసను చేసేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి సర్కార్ 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకోచ్చేందుకు చూస్తుందని, తక్షణమే వాటిని రద్దుచేయాలని టియుసిఐ జిల్లా అడ్డూరి రాజు డిమాండ్ చేశారు. కార్మికవర్గం 139వ మే డేను ఘనంగా జరపుకోవాలని కోరుతూ సోమవారం నర్సంపేటలో మేడే గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 139వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గుండపల్లిరాజేందర్, నర్సంపేట్ డివిజన్ కమిటీ సభ్యుడు ఎం.అజయ్, విజేందర్, బాదావత్ రవి, బానోత్ జవహర్లాల్, నర్సంపేట డివిజన్ కమిటీ నాయకుడు బాదావత్ రవీందర్, ఎండి కలీల్, దారాలింగన్న పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

తాటిపాముల వెంకట్రాములు

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి 2026 మార్చిలోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని ప్రకటించి, కగార్ ఆపరేషన్ పేరుతో మారణహోమానికి తలపడడం అత్యంత దుర్మార్గమన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దులలోని కర్రెగుట్టల ప్రాంతంలో కేంద్ర పారా మిలిటరీ దళాలు వేలాదిగా మోహరించి, నక్సలైట్లను పిట్టల్లాగా కాల్చిచంపడం అమానుషమన్నారు. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నా కేంద్రం స్పందించకపోవడం గర్హనీయమన్నారు. ఇటీవల కాలంలో వందలాది మందిని ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపారని, ఈ నరమేధం ఇంకెంతకాలం కొనసాగుతుందని ప్రశ్నించారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు.




## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందని వరంగల్ ఎనుమాముల మార్కెట్‌ను బంద్ చేయాలని మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును సోమవారం అందించారు. ఈసందర్భంగా ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఎఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఎఐసిటియు జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్‌లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎంతో పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకొచ్చి వాటి అమలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం కొనసాగిస్తుంది, కోడ్స్ అమలు జరిగితే కార్మిక హక్కులకు భంగం కలుగుతూ కార్మిక సంఘాలు పోరాటాలు చేసే హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నందున కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు పిలుపుమేరకు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను వరంగల్ జిల్లాలో జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా నాయకులు యాకయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కంది రవి, ఎఐటియుసి నాయకులు తదితరులుపాల్గొన్నారు.